




# జన ప్రవాహం

**ఖైరతాబాద్ గణేశుడి వద్ద ఇసుకేస్తే రాలని జనం**

**భక్తుల రద్దీ.. వీఐపీ దర్శనాల నిలిపివేత.. భారీగా ట్రాఫిక్ జామ్**

**ఖైరతాబాద్‌లో కొలువుదీరిన 63 అడుగుల "దశ మహా విద్యా గణపతి"ని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఖైరతాబాద్ పరిసరాలు ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. ఆదివారం సుమారు మూడు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా వేస్తున్నారు.**


హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : జై బోలో గణపతి మహా రాజ్ కి జై నినాదాలతో ఖైరతాబాద్ ప్రాంగణం మారుమోగిపోయింది. ఖైరతాబాద్ మెట్రోస్టేషన్, ట్యాంక్‌బండ్, టెలిఫోన్ భవన్ వైపు నుంచి వచ్చేవారికి ఏర్పాటు చేసిన క్యూలైన్లలో పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. ఖైరతాబాద్ గణేశుని దర్శించుకునేందుకు బయట ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు. ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. ఉదయం ఆరు గంటల నుంచే భారీ క్యూలైన్లు కల్పించాయి. భక్తుల రద్దీతో వీఐపీల దర్శనాలు నిలిపివేశారు. ఇదిలా ఉండగా.. ఖైరతాబాద్ పరిసర ప్రాం తాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ ప్రాంతాలు ట్రాఫిక్ దిగ్బంధంలో ఉన్నాయి. మింట్ కాంపౌండ్, లక్డీకాపూల్, టెలిఫోన్ భవన్ రోడ్డు మార్గాల్లో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక ఈ ప్రాంతానికి వెళ్లే సిటీ బస్సులు, మెట్రో రైళ్లు సైత జనంతో కిటకిటలాడాయి.



## హైదరాబాద్ వార్త

# ఫ్యాన్స్ లేకుండానే పాకిస్థాన్-న్యూజిలాండ్ మ్యాచ్

**29న జరగనున్న వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్ ❒ క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్**



హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : వన్డే ప్రపంచకప్‌లో భాగంగా హైదరాబాద్ వేదికగా భారత్ మ్యాచ్‌లు లేకపోవడంతో నిరుత్సాహంగా ఉన్న నగరవాసులకు మరో షాకింగ్ న్యూస్. నగరంలో జరగనున్న తొలి వార్మప్ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించడంలేదని రాచకొండ పోలీసులు స్పష్టం చేశారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్ లో నిరుత్సాహం నెలకొంది. వివరాల్లోకెళితే.. ఉప్పల్ స్టేడియంలో ఈనెల 29, అక్టోబరు 3న రెండు వార్మప్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈనెల 29న పాకిస్తాన్-న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. వినాయక చవితి నిమజ్జనం తర్వాత రోజు వార్మప్ మ్యాచ్ ఉండటంతో స్టేడియం వద్ద భద్రత ఏర్పాటు చేయలేమని రాచకొండ పోలీసులు ఇప్పటికే హెచ్‌సీఏకే తెలిపారు. నగరంలో 28న జరిగే నిమజ్జన వేడుకలు ప్రారంభమై..29న కూడా నిమజ్జనాలు కొనసాగుతూనే ఉంటాయని.. దీంతో ఆ రోజు జరిగే మ్యాచ్‌కు భద్రత ఇవ్వడం కష్టమవుతుందని వెల్లడించారు. ఇదే విషయంపై బీసీసీఐకి హెచ్‌సీఏ లేఖ రాసింది. దీంతో ఈనెల 29న జరిగేది కేవలం వార్మప్ మ్యాచ్ కావడంతో ప్రేక్షకులను అనుమతించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. ఇప్పటికిప్పుడు వేదిక మార్చడం కష్టంతో కూడుకున్నది కావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టికెట్లు కొనుగోలు చేసిన వారికి డబ్బులు రిఫండ్ చేయనున్నట్లు బీసీసీఐ అధికారి తెలిపారు. ఆ తర్వాత జరిగే వార్మప్ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో 29న పాకిస్తాన్-న్యూజీలాండ్, అక్టోబరు 3న పాకిస్తాన్-ఆస్ట్రేలియా మధ్య వార్మప్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇక వరల్డ్ కప్ గ్రూప్ మ్యాచ్‌లు మూడింటిని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. అక్టోబరు 6న పాకిస్తాన్-నెదర్లాండ్స్, అక్టోబరు 9న న్యూజీలాండ్-నెదర్లాండ్స్, అక్టోబరు 12న పాకిస్తాన్-శ్రీలంక మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయి. పాకిస్తాన్ జట్టు హైదరాబాద్ స్టేడియంలో వార్మప్‌తో కలిసి నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. న్యూజీలాండ్, నెదర్లాండ్స్ చెరి రెండు మ్యాచ్‌లు ఆడనున్నాయి. పాకిస్తాన్ జట్టు దుబాయ్ మీదుగా ఈనెల 27న నగరానికి చేరనున్నారని తెలుస్తోంది.

కాగా, మొట్టమొదటి సారి ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చేందుకు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం సిద్ధమవుతోంది. ఓవరాల్‌గా హైదరాబాద్‌లో 27 ఏళ్ల తర్వాత ప్రపంచకప్ మ్యాచ్ జరగనుంది. చివరగా ఎల్బీ స్టేడియంలో 1996 ప్రపంచకప్‌లో భాగంగా వెస్టిండీస్, జింబాబ్వే మ్యాచ్ జరిగింది.

# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలి

**మాజీ ఎంపి రవీంద్రనాయక్ డిమాండ్**




**సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్**

సైఫాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులు, కట్టడాల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేసి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సిఎం కెసిఆర్‌పై కేంద్ర నిఘా సంస్థలు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ మాజీ సభ్యుడు, బిజెపి నాయకుడు రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో లక్షల కోట్లు విచ్చల విడిగా ఖర్చుచేసేందుకు కెసిఆర్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని దీనిపైన కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిని సారించాలని, కెసిఆర్ అవినీతి, అక్రమాలపై కోర్టులు సుమోటోగా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారువాలా అయిన కెసిఆర్ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, దళితుడ్ని సిఎం చేస్తానని మోసం చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు దిగమింగి ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదని, మిషన్ భగీరథ, హరితహారం తదితర పథకాలన్ని అవినీతిమయి అయినాయని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ ప్రధాని నరేంద్రమోదీని చాయ్‌వాలా అని విమర్శలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యలు వింటుంటే గతంలో కెటిఆర్ అమెరికాలో బాత్‌రూంలు కడిగినట్లుగా జరిగిన ప్రచారం గుర్తుకు వస్తున్నదని, మోదిపై కెటిఆర్ విమర్శలు చేసే స్థాయిలేదని ధ్వజమెత్తారు. మహిళా బిల్లు, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా చేయడం వంటివి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన ప్రధాని మోదీ భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచంలో ఇనుమడింప జేసిన మోదీని విమర్శించే హక్కు కెసిఆర్ కూడా లేదన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ నీలారవినాయక్, దక్షిణ భారత్ మహారాష్ట్ర అండ్ మధ్య భారత్ బంజారా సేవాలాల్ సమితి నాయకులు ఆర్. శంకర్‌నాయక్, హరినాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

# మూసీ, ఈసా నదులపై నాలుగు లేన్ల వంతెనలు

**రూ.168 కోట్లతో పనులు : నేడు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన**

ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : రాజధాని నగరంలో ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మూసీ,ఈసా నదులపై వంతెనల నిర్మాణం పనులు త్వరలో సాకారం కానున్నాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా 14 వంతెనల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డులో పెరుగుతన్న రద్దీ కారణంగా ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు, ప్రజా రవాణా వ్యవస్థ మెరుగురిచేందుకు మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ సారథ్యంలో ఎంఏయుడి స్పెషల్ చీప్ సెక్రటరీ, హెచ్ఎండిఏ కమిషనర్ అర్వింద్‌కుమార్ పర్యవేక్షణలో పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మూసీ, ఈసా నదులపై 14 వంతెనలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదులపై గతంలోనే పనులు చేపట్టాలని నిర్ణయించగా, కరోనా కారణంగా పనులు కొంత ఆలస్యం అయ్యాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో మూసీ నదిపై 3 చోట్ల, ఈసా నదిపై రెండు చోట్ల మరో రెండు వంతెనలు నిర్మించాలని నిర్ణయించారు. సుమారు రూ.168 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులకు ఈపిసి పద్దతిలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. హెచ్ఎండిఏ నిర్మించే ఐదు వంతెనల నిర్మాణ పనుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రూ.42 కోట్ల వ్యయంతో ఉప్పల్ భగాయత్ లేఅవుట్ వద్ద, రూ.35 కోట్లతో ప్రతాపసింగారం, గౌరెల్లి మధ్య, రూ.39 కోట్లతో మంచిరేవుల వద్ద, మరో రూ.32 కోట్లతో బుద్వేల్ ఐటి పార్కు వద్ద ఈసానదిపై, రూ.20 కోట్లతో బుద్వేల్ ఐటి పార్కు-1 సమీపంలో ఈసా నదులపై హెచ్ఎండిఏ వంతెలను చేపట్టనుంది. ఉప్పల్ భగాయత్, ప్రతాపసింగారం ప్రాంతాల్లో 210 మీటర్ల పొడవునా మూసీ నదిపై నాలుగు లైన్ల రహదారి వంతెనలు నిర్మాణం జరుగనుంది. టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని హెచ్ఎండిఏ ఎస్ఇ యూసుఫ్‌హుస్సేన్ తెలిపారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని తెలిపారు. వంతెనల నిర్మాణం 15 నెలల గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. 16 మీటర్ల వెడల్పు, 200 మీటర్ల పొడవులో ఒక్కో వంతెన ఉంటుందని తెలిపారు. కాగా సోమవారం వంతెనలు నిర్మించే ప్రాంతాలను స్థానిక పోలీసులు, హెచ్ఎండిఏ అధికారులు సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తున్నారని ఆయన తెలిపారు. మూసీ వంతెనల నిర్మాణంతో స్థానికుల సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నర్సింహులు దీక్షకు సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి సంఘీభావం




**మోత్కుపల్లి నర్సింహులకు దీక్షలో సంఘీభావం తెలుపుతున్న కుమార్‌చౌదరియాదవ్**

సైఫాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు ఆదివారం ఎన్టీఆర్ ఘాట్‌లో చేపట్టిన ఒకరోజు నిరసన దీక్షకు సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ సంఘీభావం ప్రకటించారు. ఆయన్ని చౌదరి పరామర్శించి మాట్లాడారు. అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబును సిఎం జగన్‌రెడ్డి అరెస్టు చేయించి పైశాచికా ఆనందాన్ని పొందుతున్నారని చెప్పారు. ఆర్థిక నేరస్తుడైన జగర్‌రెడ్డి అరెస్టు అయి 16 నెలలు జైలులో ఉన్నప్పుడు దేశంలోగాని, రాష్ట్రంలోగాని ఎవరు విచారం వ్యక్తం చేసిన దాఖాలాలు లేవని, కానీ చంద్రబాబు అక్రమ అరెస్టుకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణను చూసి వైసిపి నాయకులు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. త్వరలోనే చంద్రబాబు జైలు నుంచి కడిగిన ముత్యంలాగా భయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో పెరిగిన జోష్

**మైనంపల్లి వద్దకు క్యూ కడుతున్న కాంగ్రెస్ నేతలు**

**పార్టీలో చేరికపై స్పష్టత లేకున్నా ఎమ్మెల్యేకు మద్దతు**

**మైనంపల్లి సత్తాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ప్రొఫెసర్ నాగేశ్వర్**



హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మారారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం ద్వారా రాష్ట్ర రాజకీయ నేతలలో తాను ఎందుకు ప్రత్యేకతో చాటి చెప్పారు. బిఆర్ఎస్‌లో శ్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదని ఒకరిద్దరు కనుసన్నల్లో పార్టీ నడుస్తోందని విమర్శించారు. భవిష్యత్తులో ఈ తీరు పార్టీని తీవ్రంగా నష్ట పరుస్తుందని హెచ్చరించారు. ప్రజా సమస్యలు వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పుకోవడానికి స్థానం లేదని కుండబద్దలు కొట్టారు. బలమైన పార్టీకి ఛాలెంజ్ విరసరడం ద్వారా ప్రధానంగా కాంగ్రెస్‌లో జోష్ నింపారనే చెప్పుకోవాలి. కాంగ్రెస్‌లో చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో నేతలు, కార్యకర్తలు హడావిడి మొదలైంది. నగరం నలుమూలలు నుంచే కాకుండా మెదక్, నిజామాబాద్, మెద్చెల్ జిల్లాలు నుంచి కాంగ్రెస్ నేతలు ఆయనను కలవడానికి క్యూ కడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఈ పరిణామం చర్చాంశనీయంగా మారింది. కొడుకు టిక్కెట్ విషయంలో సాగిన వివాదానికి తెరదించుతూ బిఆర్ఎస్ నుంచి బయటకి వచ్చిన నాటి నుంచి పరిణామాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మైనంపల్లికి అన్ని రాజకీయ పార్టీలో స్నేహితులు శ్రేయోభిలాషులు ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయనకు మద్దతు పెరుగుతోంది. కాంగ్రెస్‌లోకి వెళితే మాత్రం ఆ పార్టీకి ప్లస్ పాయింట్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన క్యాడర్ అధిక శాతం ఆయన వెంట నడవడానికి సిద్దంగా ఉన్నారు. కార్పొరేటర్లు పలువురు ఊగిలాట ధోరణి ప్రదర్శిస్తుండగా బిఆర్ఎస్, కాంగ్రెస్ క్యాడర్ కలిస్తే మాత్రం మైనంపల్లి తిరుగు లేకుండా ఉంటుందనేది స్థానిక టాక్. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసినా భారీ మెజారిటీ రాకున్నా విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయి. మైనంపల్లి కచ్చితంగా కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం ఊపందుకున్న తరుణంలో పార్టీలో జోష్ పెరిగిందనే చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా చరిష్మా ఉన్న నేత కావడంతో ఆ పార్టీ మైనంపల్లి సేవలను వినియోగించుకుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. రేవంత్ రెడ్డి తరువాత ప్రజలులో ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న నేత పార్టీలో కనపడడం లేదు. మైనంపల్లి పార్టీలోకి వెళితే మాత్రం జంట నగరాలుతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను పార్టీ క్యాడర్‌ను ప్రభావితం చేయగలరు. ప్రముఖ ఎనలిస్ట్ ప్రొఫెసర్ నాగేశ్వర రావు మైనంపల్లి శక్తి సామర్థ్యాలుపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా మైనంపల్లికి ప్రత్యేక బ్రాండ్ బలగం ఉందని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నా సొంత ఇమేజ్‌తో విజయం సాధించే సత్తా గల నాయకుడన్నారు. కులాలు మతాలకు అతీతంగా అందరిని కలుపుకుని పోయే నాయకుడని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాటి నుంచి బలమైన నేతగా ఎదిగారని తెలిపారు. చంద్రబాబు, కెసిఆర్ బొమ్మలు లేకుండా విజయం సాధించే సత్తా ఉన్న నేతగా అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినాటి నుంచి రాష్ట్రం నలుమూలలు నుంచి ఆయనకు వస్తున్న మద్దతు చూసే నాగేశ్వర్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరితే మైనంపల్లి సేవలను పార్టీ పూర్తిగా వినియోగించుకుంటుందా అనేది కూడా వేచి చూడాలి. జాతీయ పార్టీలో సీనియర్ల సంఖ్య భారీగా ఉన్న నేపథ్యంలో కొత్తగా వచ్చే నేతకు గౌరవం ఉంటుందా అన్నది కూడా ప్రశ్నార్థకమే. ఒకరి దయాదాక్షిణ్యాలుపై ఆధారపడే మనస్తత్వం ఎమ్మెల్యేలో ఎక్కడా లేదు. కాంగ్రెస్‌లోకి వెళితే ఆయన ఇమిడగలరా అనే సందేహం కలగక మానదు. ఏది ఏమైనా ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు నుంచి ఆయనకు వస్తున్న మద్దతు హాట్ టాపిక్‌గా మారింది. మైనంపల్లి సేవలను పార్టీ సమర్థవంతంగా వినియోగించుకుంటే ఫలితాలు ఉంటాయనేది స్పష్టంగా కనపడుతోంది.

# దేశాభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎంతో ఉంది

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**అఖిలభారతీయ క్షత్రీయ మహాసభ-1897 జాతీయ కార్యవర్గ సమావేశాను ప్రారంభిస్తున్న హర్నానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దినేష్‌ప్రతాప్‌సింగ్ తదితరులు**

చిక్కడపల్లి సెప్టెంబరు 24 ప్రభాతవార్త: దేశాభివృద్ధిలో క్షత్రీయుల పాత్ర ఎంతో ఉందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అఖిలభారతీయ క్షత్రీయ మహాసభ-1897 జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బయాజ్‌జీ, మహాసభ యూత్ ప్రెసిడెంట్ ఠాకూర్ శక్తిసింగ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మహాసభ అఖిల భారత అధ్యక్షుడు దినేష్‌ప్రతాప్‌సింగ్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో క్షత్రీయుల పాత్ర ఎంతో ఉందని, ఇదే సామాజిక వర్గానికి చెందిన మహారాణాప్రతాప్ లాంటి యోధులు స్వాతంత్ర్యం రావడానికి త్యాగాలను చేయడంతో పాటు దేశ ప్రతిష్టకు, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర క్షత్రీయులదేనని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా భాగస్వామ్యం ఎంతో ఉందని,నరేంద్రమోదీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వంలో హోంమంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్ క్షత్రియుడు కావడం గర్వించదగినదన్నారు. దేశంలోని దక్షిణ, ఉత్తర భారతంలో క్షత్రియులు బలంగా ఉన్నారని, వీరంతా మరింత ముందుకు సాగాలని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల్లో అక్షరాస్యం శాతం పెరగాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరికి విద్యను అందించే విధంగా కృషి సాగాలన్నారు. విద్యలో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, విద్య అత్యంత ప్రధానమైన ఆయుధం అని అన్నారు. యువత ఉద్యోగాలు పొంద డమే కాకుండా ఉద్యోగాలు, ఉపాధి కల్పించేస్థాయికి ఎదగాల ని, తలదించుకుకోకుండా తల ఎత్తుకుని ముందుకు సాగేది క్షత్రియ సమాజం అని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధం గా 33 శాతం రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్‌కు చట్టబద్దత కల్పించడం జరిగిందని, మహిళ ఎక్కడుంటే అక్కడ ప్రగతి ఉంటుందని, మహిళలను ప్రోత్సహించాలని అన్నారు. సంస్కృతి, సామాజిక, ఆర్థికంగా రాణించిన చరిత్ర క్షత్రి యులకే సాధ్యమైందని, ఇది మంచి పరిణామం అని అన్నా రు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మహాసభ అఖిల భారత అధ్యక్షుడు దినేష ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ క్షత్రియ సమాజం ఐకమత్యంగా ఉంటూ సంఘటితంగా ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో భాగస్వాముల వుతూ, ప్రజలకు సేవ చేయడంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జమ్ముకశ్మీర్ రాష్ట్ర మాజీ మంత్రి గుల్‌చైన్‌సింగ్ చరక్, మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ హరేంద్రసింగ్, తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ ఠాకూర్ శక్తీసింగ్, మహాసభ దక్షిణభారత ఇంచార్జ్ ఠాకూర్ విజయ్‌సింగ్ బైస్ జీ తదితరులు పాల్గొన్నారు.



**బాలాపూర్ గణపతికి పూజలు చేస్తున్న రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్**


# బాలాపూర్ గణేశునికి రాచకొండ పోలీస్ కమిషనర్ పూజలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: ప్రఖ్యాత బాలాపూర్ గణేష్ మండపాన్ని ఆదివారం రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ సందర్శించారు. పలువురు పోలీసు అధికారులతో కలిసి బాలాపూర్‌కు విచ్చేసిన ఆయనకు గణేష్ ఉత్సవ సమితి వారు అర్చకులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు తర్వాత ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి కమీషనర్ డిఎస్ చౌహాన్‌ను సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# నకిలీ డాక్టర్ అరెస్టు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: నకిలీ డాక్టర్‌గా చెలామని అవుతూ ఫైల్స్ పేరుతో వైద్యం చేస్తున్న ఓ వ్యక్తిని ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని తుకారాంగేట్ పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ చౌరస్తాలోని మీనా ఆసుపత్రి పక్కన తూహిన్ కుమార్ మండల్ (30) అనే వ్యక్తి గత కొద్ది రోజుల నుంచి తుకారాంగేట్‌లో గీతా క్లీనిక్ పేరుతో ఫైల్స్ చికిత్స నిర్వహిస్తున్నాడు. 10వ తరగతి చదువుకున్న ఇతను 2012లో చిత్తూరు జిల్లా మదన పల్లిలోని డాక్టర్ విశ్వాస్ వద్ద సహాయకుడిగా చేరి ఫైల్స్ (హర్షమొలలు) చికిత్స నేర్చుకున్నాడు. 2016లో నగరానికి వచ్చి ఎలాంటి అనుమతి పత్రాలు పొందకుండా క్లీనిక్‌ను కొనసాగిస్తు న్నాడు. వైద్య వృత్తికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకుండా ఫైల్స్‌క్లీనిక్‌ను కొనసాగిస్తున్నా డని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడం తో క్లీనిక్‌పై దాడులు నిర్వహించి క్లీనిక్‌లోని నకిలీ మందులను స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సిఐ అంజనేయులు ఆధ్వర్యంలో ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా పూజలు



గోషామహల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.గోషామహల్ నియోజకవర్గంలోని వినాయక మండపాలల్లో బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్‌బిలాల్,గన్‌ఫౌండ్రి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆశీష్‌పండిత్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.బోగ్గులకుంటలోని గణేష్ మహారాజ్ మండపంలో ప్రత్యేకపూజలు చేశారు.

## మంత్రి కెటిఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మంత్రి తలసాని


బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం పటిగడ్డలో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ఈ నెల 26వ తేదీన సాయంత్రం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ ప్రారంభించే కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బేగంపేట్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమైయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్ తరుణి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, నరేందర్ రావ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజ సంఘటనలే.. కళ్లకుకట్టిన ఊసరవెల్లి నాటకం

**తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ**


ఊసరవెల్లి నాటక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మామిడిహరికృష్ణ

రవీంద్రభారతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలన్నింటిని కళ్లకుకడుతూ వాటిని ఆధారంగా తీసుకొని రూపొందించిన నాటకం ఊసరవెల్లి అని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని తన కార్యాలయంలో ఆ నాటకాన్ని సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ అన్నారు. సింగపంగ థియేటర్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో ప్రదర్శింపనున్న ఈ నాటకంలో నటీనటులు తమతమ పాత్రలకు ప్రాణంపోసి జీవించి ఆహుతులను ఆకట్టుకొనే రీతిలో నటనా ప్రదర్శన కావించనున్నట్లు తెలుపుతూ నాటక రచయిత సింగపంగ ప్రభాకర్, టీం టెక్నీషియన్స్ బాబా, సంధ్య సింగపంగ, ప్రశాంతి, ప్రభు, కృష్ణ తదితరులను ఎంతగానో అభినందించి, నాటక ప్రదర్శన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## అమరవీరుల స్థూపం నుంచి బిజెపి కార్యాలయం వరకు ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆదివారం అమరవీరుల స్థూపం నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు ఉమేశ్, ఆకుల సురేందర్, మహిళా నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సార్టీలో 3000 మందికి అన్నదానం



బేగంపేట సెప్టెంబరు 24, ప్రభాతవార్త : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎస్సార్టీలో నిర్వహకులు రాజ, దర్శన్, మహేష్, శ్రీనివాస్, సంతోష్ నారాయణ, రాజేష్. శ్రీధర్ ల ఆధ్వర్యంలో మూడువేల మందికి అన్నదానం నిర్వహించారు.



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గా సేవా సమితి అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ ఉస్మాన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన మండపంలో మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్ పాల్గొన్ని వినాయక ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు బోయిని వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్ నియోజకవర్గంలోని వీధివీధిలలో వినాయక మండపాలలో గణనాథుడు వివిధ రూపాలలో కొలువుదీరాడు. బేగంబజార్, ఉస్మాన్‌గంజ్, జాంబాగ్ తదితర ప్రాంతాలల్లో మండపాలల్లో గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని పూజలను చేశారు

## ప్రపంచం గుర్తించేలా రికార్డ్స్ సాధించడం గొప్ప విశేషం



సర్టిఫికేట్లను ప్రదానం చేస్తున్న వేణుగోపాలాచారి

సైఫాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: సైకాలజీస్టుల సేవలు ప్రపంచం గుర్తించేలా 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' లో చోటు సంపాదించడం హర్షణీయమని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి చెప్పారు. ఈ మేరకు తెలంగాణ సైకాలజీస్ట్స్ అసోసియేషన్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం మానసిక ఆరోగ్యం పట్ల అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించేకున్న విజేతలకు ఆయన ధృవీకరణ పత్రాలను అందజేసి ప్రసంగించారు. ప్రసుతం సమాజంలో యువత మానసిక ఆరోగ్యం అత్యంత కీలకమని, యువతో మానసిక ఆరోగ్యం అవగాహన కల్పించాల్సిన బాధ్యత సైకాలజీస్టలపై ఉందన్నారు. ఆరోగ్యం అంటే వ్యక్తి మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే పూర్తి ఆరోగ్యవంతుడని అంటారని ఆయన చెప్పారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ దక్షిణ భారత రిజియన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎలియజన్ మాట్లాడుతూ అసోసియేషన్ నిబంధనల ప్రకారం లండన్‌కు చెందిన మా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు చేసుకోవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాక్షించారు. అసోయేషన్ అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతోపాటు సంఘాన్ని ప్రపంచ చిత్ర పటంలో చూడటమే తమ ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి శ్రీపూజ, నాయకులు కృష్ణా సాహితి, శ్రీహరి, చిరంజీవి, అర్చన, వనజ, శ్రీదేవి, అనిత, జగదీశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆలమూరోళ్ల కథలు 'గ్రంథావిష్కరణ


ఆలమూరోళ్ల కథలు గ్రంథావిష్కరణ చేస్తున్న పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: సంపాదకుడు గోడవర్తి శ్రీనివాస్ రూపొందించిన 'ఆలమూరోళ్ల కథలు' (కథా సంకలనం) గ్రంథావిష్కరణ ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో పద్మశ్రీ డా.కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. సృజన భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇనాక్ ప్రసంగిస్తూ ఈ పుస్తకంలో ఉన్న 16 కథలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. ఆలమూరు వారి సాహిత్యం, కథలు, కళలు తదితర సాధించిన విషయాలతోపాటు చేసిన మానవతా విలువలు, ఊరు, చిన్ననాటి జ్ఞాపకాలు అన్ని పొందుపరచడం జరిగిందన్నారు. ఆలమూరు వారు ఒక సంఘంగా ఏర్పడి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, అలా తెచ్చుకోగరని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ గ్రంథావిష్కరణ సభలో ప్రముఖ తెలుగు సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు డా.సత్యవోలు, సుందరసాయి, రసమయి అధ్యక్షుడు డా.ఎం.కె.రాము, ప్రముఖ కథా నవలా రచయిత్రి పోలా ప్రగడ రాజ్యలక్ష్మి, సినీ నటుడు జెన్నీ, సృజన భారతి అధ్యక్షుడు కొమ్మురి ప్రసాద్, గోవర్తి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సాగిన ఫలాలలో అభిషేకం


వివిధ ఫలాలలో అభిషేకంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా స్వామివారికి వివిధ ఫలాలలో అభిషేక కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, అర్చకులు కాశీనాథ్‌శర్మ, గోపాలాచార్యులు, భవానీ ఆచార్యులు, రామాచార్యులు, జగన్మోహనాచార్యులు, ఆలయం పూర్వ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, ధర్మకర్తలు ఎఎస్‌వి.రమణమూర్తి, జి.హరిత, స్వ రూప, భక్త బృందం సభ్యుడు జి.గజానంద్, ఆలయం సిబ్బంది రాజు, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటసాయినగర్ గణపతికి పూజలు.. అన్నదానం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని వెంకటసాయినగర్ పేజ్-1 కాలనీలో ఆదివారం వినాయకమండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు గుర్రాల పార్థీవరెడ్డి ఆహ్వానం మేరకు సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ విచ్చేసి విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటసాయినగర్‌పేజ్-1 కాలనీలో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్‌తో పాటు నాయకులు విచ్చేసి గణనాధునికి పూజలు చేయగా కాలనీ అధ్యక్షులు పార్థీవరెడ్డి వారిని శాలువాలతో సన్మానించగా అన్నదానం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంచాల సుధాకర్, నాయకులు పాలడుగు సందీప్‌రెడ్డి, మంచాల క్రాంతికుమార్, కాలనీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, పన్నాల పూలమ్మ, ప్రధానకార్యదర్శి అజ్మీర్‌మాల్యా, కార్యవర్గసభ్యులు రాజారాం, రాంమూర్తి, ఆనంద్, వీరగోని శ్రీకాంత్‌గౌడ్, ఉదయ్‌కుమార్, నాగరాజు, సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బాలరత్నం ఎన్నిక

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం భవనంలో ఆదివారం జరిగిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గూడెపు నర్సింగ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా గ్రామ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఎదులాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులుగా చిర్ర బాలరత్నం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా కందుల పాండు, ఈగల పెద్ద మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా కందుల రామక్రిష్ణ, సహాయ కార్యదర్శులుగా జవ్వాజి రమేశ్, కొర్నె బాలేష్‌బాబు, కోశాధికారిగా కొత్తన్‌ఫోన్ చిరంజీవి, ఉదారి మహేశ్, ఆర్గనైజర్లుగా పూల నాగులు, పెద్ద లింగం, కార్యవర్గసభ్యులు నర్ర బాలయ్య, శ్రీరామ్ శ్రీరాములు, పసుమాల రాములు, తలారి బాలయ్య, శామంతుల శ్రీరాములులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. సంఘం మాజీ అధ్యక్షులు, సలహాదారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మనెంట్ చేసి జిఒ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటియు మండల కార్యదర్శి ఎన్.సభిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు హామీ ఇచ్చి విస్మరించడం సిగ్గుచేటన్నారు. మండలంలోని పది గ్రామపంచాయతీల కార్మికులు కలసి అందోళన నిర్వహించారు. కార్మికుల సమస్యలను తీర్చాలని ఈనెల 25 వతేదీ లోగా సంతకాల సేకరణ జరిపి మద్దతు కూడదామని తెలిపారు. ఈకార్యక్రమంలో రవి, రాజు, బిక్షపతి, మహేశ, ఎల్లమ్మ, అంజమ్మ, యాదమ్మ, సుజాత, శోభ, లావణ్య, విజయమ్మ, లక్ష్మి, సత్తెమ్మ, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లి దీక్షకు టిడిపి నేతల సంఘీభావం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు చేపట్టిన నిరసనదీక్షకు ఘట్‌కేసర్ మండల టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్‌ఘాట్‌లో చంద్రబాబును జైలుకు పంపడాన్ని నిరసిస్తూ మోత్కుపల్లి నిరసనదీక్ష చేయగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్‌తో పాటు ఘట్‌కేసర్ మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, టి.మహేశ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు కొండా జంగారెడ్డిలు వెళ్లి మద్దతు తెలిపారు.

## నేత్రపర్వం భారత్ ఆర్ట్స్ గురువందన కృష్ణాష్టమి వేడుకలు



నాట్యగురువులను సత్కరిస్తున్న వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, రమణారావు

రవీంద్రభారతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : భారత్‌ఆర్ట్స్, ఏబిసి ఫౌండేషన్లు భారతీయ సంస్కృతి, శాస్త్రీయ సంప్రదాయ కళలను జాతీయస్థాయిల్లో వివిధ రాష్ట్రాల్లో కళాప్రదర్శనలు అద్భుతంగా నిర్వహిస్తూ భారతీయ, తెలుగుజాతి కళా ప్రతిభాపాటవాలను విశ్వవ్యాప్తం చేస్తున్నారని కొనియాడిన తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలచారి తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు కళా తదితర రంగాల్లో ప్రోత్సహించాలని, అప్పుడే వారు మానసిక శారీరక ఆరోగ్యం మనోఉల్లాసంతో చైతన్యవంతులుగా ఎదిగి అత్యున్నతస్థాయికి చేరుకొంటారని స్పష్టం చేశారు. మన హైందవ సంస్కృతి, సనాతన ధర్మాన్ని, కళావైభవాన్ని ప్రభుత్వంతోపాటు ప్రైవేట్ సంస్థలూ కాపాడాలని కోలేటి దామోదర్‌గుప్తా పిలుపునిచ్చారు. దైవజ్ఞశర్మ గు అంటే చీకటి, రు అంటే వెలుగని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చేవాడే గురువు వందనమొనర్చడం ప్రతీఒక్కరి బాధ్యతన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థల అధ్యక్షులు కె.వి.రమణారావు, లయన్ లలితారావుల నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన గురువందనం, కృష్ణాష్టమి వేడుకలు వందలాదిమంది చిన్నారుల వివిధ నృత్యప్రదర్శనలు విచ్చేసిన అశేష ప్రేక్షకులకు నేత్రపర్వం కావించి మంత్రముగ్ధులను చేయగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న డా. సముద్రాల వేణుగోపాలాచారి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తాలు ఆత్మీయ అతిథులు దైవజ్ఞశర్మ, రాగిణి, వేణుశ్రావణ్, మారుతీ వరుణ్‌లతో కలిసి నేటి కళాప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల గురువులు 16మందిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను; వారి శిష్యులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

## ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి**



గండిపేటలో స్వచ్ఛ ర్యాలీలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కమిషనర్ సురేందర్‌రెడ్డిలు

నార్సింగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం మున్సిల్ పరిధిలోని గండిపేట వార్డు కార్యాలయం నుంచి గండి మైసమ్మ ఆలయం వరకు "ఇండియన్ స్వచ్ఛత లీగ్" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కమీషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపాల సునీత గణేష్, విజిత ప్రశాంత్ యాదవ్, డిఇ నర్సిహ్మారాజు, మేనేజర్ ఎ.ఇ.శ్రీనివాస్, టిపిఎస్ పావనీరావ్‌లతో కలిసి చైర్ పర్సన్ రేఖ యాదగిరి పాల్గొని, కార్మికులతో కలిసి దేవాలయం ప్రాంగాణం, రోడ్డు ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ కవర్లు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ళు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటిలోని చెత్తను ఎత్తి రోడ్లపై వేయడం మానేయాలని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే చెత్త వేయాలని తెలిపారు. ఇంటి లోపల, బయట నీరు, చెత్త నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. నీరు, చెత్త నిలువ ఉంటే వ్యాధి కారకాలైన దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని హెచ్చరించారు. ప్రజలందరూ భాగస్వాములయితేనే ఏ కార్యక్రమమైన విజయవంతం అవుతుందని, స్వచ్ఛత విషయంలో ప్రజలు అందిస్తున్న సహకారం బాగుందన్నారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ కవర్లు వాడడంను తగ్గించుకోవాలని సూచించారు. కిరాణషాపులకు, కూరగాయలకు వెళితే వెంట బట్ట బ్యాగులు తీసుకెళ్లాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు, కప్‌లు అన్నింటిని బహిష్కరించాలని సూచించారు. ఈ ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులు భూమిలో కరిగేందుకు వందల ఏళ్ల సమయం పడుతుందని, ఫలితంగా భూమి కలుషితం అయ్యి పంటలు పండటం కష్టతరం అవుతుందన్నారు. ప్లాస్టిక్ నదులు, సముద్రాలలో కలువడం వలన ఆ నీరు కలుషితం అయ్యి ఇప్పటికే జలచర జీవులు వేగంగా నశించిపోతున్నాయన్నారు. ఆలోచించే శక్తి కలిగిన మనిషి ప్రకృతికి విరుదద్దంగా జీవనం సాగించి, ప్రకృతి సిద్దంగా జీవిస్తున్న ఇతర ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాడని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు ప్రకృతి సిద్దంగా జీవించేందుకు అడుగులు వేస్తే కాలుష్యం తగ్గిపోతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ప్రతినిధులు, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన పార్టీ తరపున ఆదుకుంటాం

పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన పార్టీ తరపున ఆదుకుంటామని ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, కందనెల్లితాండా, గోపాల్‌పూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమీటిలను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా లొంక నర్సిములు మాట్లాడుతూ హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. తాండూరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జయభేరి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు ఎవరు కూడా ఆధైర్యపడవద్దని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, అందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రెగొండి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## చెరువులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: తాగిన మైకంలో చెరువులో ఈతకు వెళ్ళి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ (32) కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు. ఈ క్రమంలో శనివారం ఎర్ర శ్రీనివాస్, బ్యాగరి సురేష్, బ్యాగరి రాములు, బైండ్ల శ్రీను నలుగురు వ్యక్తులు పనిమీద తాండూరుకు వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గమధ్యములో మద్యం సేవించి మంబాపూర్ మీదుగా వస్తుండగా మంబాపూర్ శివారులో గల మంబాచెరువు వద్ద మృతుడు శ్రీనివాస్ స్నానం చేయడానికి తాగిన మైకంలో ఈత కొడుతు అందరు చూస్తుండగానే ప్రమాదావశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. పోలీసుల సహకారంతో ఆదివారం ఉదయం చెరువులో గాలించి శ్రీనివాస్ మృతదేహన్ని వెలికితీశారు. మృతుడి బార్య శశికళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.


6వ వార్డు గణేష్ మండపాల్లో పూజలు నిర్వహించిన బిజెపి నాయకురాలు సుస్మిత, భానుక మల్లికార్జున్ తదితరులు

## పరిసరాల పరిశుభ్రతకు మహా శ్రమదాన్‌లో భాగస్వాములు కావాలి : మధుకర్ నాయక్



బోయిన్‌పల్లి రామన్నకుంట లేక్‌లో స్వచ్ఛతా హీ సేవాలో కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ రామక్రిష్ణ, మాజీ వి.పి.మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 24 ప్రభాత వార్త: పరిసరా లను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛతా హీ సేవా మహాశ్రమదాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోయిన్‌పల్లి రామన్నకుంట లేక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రామన్న కుంట లేక్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోన ప్రాంతాలు మురికి కూపంగా మారకుండా సర్వాంగ సుందరంగా తీర్చిదిదే ందుకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిజెపి నాయకులు భానుక మల్లికార్జున్, పరశరామ్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘానికి 3లక్షల ఆర్థిక సహాయం

శామీర్‌పేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : లక్ష్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణం అసంపూర్తిలో ఉండటంతో నిర్మాణం పూర్తి కోసం ఆ సంఘం సభ్యులకు తీన్మార్ మల్లన్న 3లక్షల రూపాయల నగదు ఆర్థిక సహాయంను అందజేశారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘంకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన కార్యాలయం ఫీర్జాదిగూడకు వెళ్లి కలిసి ఆర్థిక సహాయంను మున్నూరుకాపు సంఘం సభ్యులు అందుకున్నారు. సాటి వారికి సాయం చేయటం సంతృప్తిగ ఉందని, ప్రజాసేవకే తన జీవితం అంకితమని తీన్మార్ మల్లన్న పేర్కొన్నట్లు వారు తెలిపారు. దీనిలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎల్ దయానంద్‌పటేల్, సంఘం నాయకులు జైహింద్‌పటేల్, సింగం నర్సింగ్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి క్యాతం రవి, సింగం పవన్‌కుమార్, కవాడి రవి, వి.వేణుగోపాల్, సింగం భాస్కర్, సింగం రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట

పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రబాతవార్త: విద్యారంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో పిఆర్‌టియుటిఎస్ వికారాబాద్ జిల్లా యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న 129 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తాండూరులో పిఆర్‌టియు భవన నిర్మాణానికి కృషిచేస్తానని అన్నారు. నర్సింగ్ కళాశాల కోసం రూ. 25 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పిఆర్‌టియు అంటే ఉపాధ్యాయ సంఘాలను అతి పెద్ద సంఘంగా ఎన్నో దశాబ్దాల నుంచి ప్రఖ్యాతి గాంచిందని అన్నారు. విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందిస్తున్నామని గుర్తుచేశారు. పిఆర్‌టియుటిఎస్ సమస్యలను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. మీ ఆశీర్వాదాలు గౌరవ ముఖ్యమంత్రిపైన, తన పైన ఉండాలని, వచ్చె ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఓటు వేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రెసిడెంట్ కడియాల చంద్రశేఖర్, సెక్రటరి అమర్‌నాథ్, గౌరవ అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పూల రవిందర్, మండల పిఆర్‌టియు అధ్యక్షులు రాజశేఖర్, ప్రదానకార్యదర్శి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆమనగల్లు, సెప్టెంబర్24, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ 15వవార్డులోని శివాలయం కాలనీకి చెందిన ఎంగలి వేణుమూర్తి అనారోగ్యంతో కన్నుమూసాడు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, కాంగ్రేస్ పార్టీ నేత సుంకిరెడ్డి వేణుమూర్తి మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈమేరకు ఫౌండేషన్ ప్రతినిధులు రచ్చ శ్రీరాములు, మస్నగిరి, ఎంగలి ప్రసాద్‌లు ఐక్యత ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులు ఎంగలి చంద్రశేఖర్, ఎంగలి శ్రీధర్‌లకు అందజేశారు.

## ఆయిల్ ఫాం సాగుపై రైతులకు ప్రత్యేక శిక్షణ

ఆమనగల్లు, సెప్టెంబర్24, ప్రభాతవార్త: ఆయిల్ ఫాం సాగుపై సోమవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఉద్యానవనశాఖ మండల ఇంచార్జ్ అధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని రాంనుంతల రైతువేదిక క్లస్టర్ భవనంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రైతులకు శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు.

**IN THE COURT OF HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**O.S.No. 763 OF 2023**

**Between:**
1. Smt Susheela Raj W/o late M.S.Raj, Aged about: 85 years, Occ: Household, R/o Plot No. 38, Laxmi Nagar Colony, Near Nalla pochamma Temple, Picket, Secunderabad.
2. Sri Kishore Kumar Raj S/o late M.S.Raj, Aged about: 67 years, Occ: Retd .Employee, R/o H.No. 18-199, Hanumanpet, Malkajgiri, K.V.Ranga Reddy (Dist), Hyderabad-500047.
3. Smt Daya Kanthi Pillay W/o N.Krishna Kumar Pillay, late M.S. Raj, Aged about: 65 years, Occ: Retd Employee, Plot No. 98, Patharaguda Shi Mandir Road, Jadalpur, Bastar, Chhattisgarh.
**...Plaintiffs**

**AND**

1. The Tahasildhar, Tirumalagir Mandal, Tirumalagir , Secun derabad.
2. All Concerned
**...Defendants**

Please take notice that the above Plaintiffs have filed above suit against you for status declaration that they are the legal heirs of deceased Late M.S.Raj S/o M.Chinaswamy Pillay and the said case is stands posted on **16-10-2023** for your appearance. So if anybody have any objection for the same may appear before above Hon'ble Court on **16-10-2023** by **10.30 A.M** by person or through advocate otherwise the matter will be decided exparte.

**(BY ORDER OF THE COURT)**
**BAVANDLA SATYANARAYANA**
**K.MURALI MOHAN**
Advocates
Off :Flat No. 110, H.No. 11-1580, Street No.8,Classic Residency, Mylargadda,Chilkalguda, Secunderabad **9848070554.**

## నియోజకవర్గ ప్రజలే నా బలం.. బలగం: మంత్రి



శంకుస్థాపనలు చేసిన మంత్రి సబితారెడ్డి: పక్కన ఎమ్మెల్సీలు సురభివాణి దేవి, యెగ్గే మల్లేషం, మేయర్ పారిజాత తదితరులు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ ప్రజలే తన బలం. తన బలగం అనీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ హామీ మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు విడుదలైన రూ.50కోట్ల నిధుల నుండి తొలి విడతగా ఆదివారం రూ.12.08లతో వివిధ డివిజన్లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గే మల్లేషం, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, పలువురు కార్పొరేటర్లతో కలిసి ఆమె 12,11,10,14,13,15,16,20 డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి 43 శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. గడచిన నాలుగున్నరేళ్ళల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యాతం పవన్‌యాదవ్, సుక్క శివకుమార్, బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, జెనిగె భారతమ్మ కొమురయ్య యాదవ్, నేనావత్ బాలు నాయక్, ఎర్ర మహేశ్వరి జైహింద్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## వినాయకులకు డిసిసి అధ్యక్షుడి పూజలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని ఆదర్శ హిల్స్, లెనిన్‌నగర్ రైతుబజార్, ప్రశాంతిహిల్స్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించిన రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, దేవగోని కృష్ణ, సిద్దాల శ్రీశైలం, కీసర యాదిరెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, స్వామినాయక్, సిద్దుచారి, సుభాష్‌రెడ్డి, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి గణేష్ పటాన్ని అందజేస్తున్న విజయరంగా తదితరులు




గణపతి లడ్డూను అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చైతన్యపురిడివిజన్ వినాయకనగర్ కాలనీ మారుతియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి, లైన్స్‌క్లబ్ హెల్త్‌క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయ రంగా, చైతన్యపురి టిఆర్‌ఎస్ యూత్ ప్రెసిడెంట్ సొంటి చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి గణపతి చిత్రపటాన్ని విజయరంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోతి నర్సి రెడ్డి, రామనరసయ్య, అనిత, గట్టు శ్రీనివాసులు, రమణారెడ్డి, వీరన్న యాదవ్, తిరుమలరెడ్డి, పులి వెంకట్ పాల్గొన్నారు.

**రూ.31వేలు పలికిన గణపతి లడ్డు...** లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట, స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌభాగ్యపురం కార్యాలయం వద్ద గణేశు ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం, లడ్డు వేలం నిర్వహించారు. చంద్రమౌళి సురేందర్ రూ.31 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా లడ్డుని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమలత, మాజీ కార్పొరేటర్ జివి.సాగర్‌రెడ్డి, ఉదయగౌడ్, నిఖిల్, లైన్స్ క్లబ్ చైర్మన్ కొట్టం జంగాయాదవ్, కోలా శ్రీనివాస, కర్ణ శ్రీనివాస్, విజయగౌడ్, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట సాయిరాంనగర్‌లో అన్నదానం



హోమం నిర్వహిస్తున్న నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ సాయిరాంనగర్‌లోని గణనాధుడి మండపంవద్ద ఆదివారం గణపతి హోమం నిర్వహించారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి కమల సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కాగా అంజిరెడ్డికాలనీ, సాయిరాంనగర్ కాలనీలకు చెందిన మహిళలు వచ్చి గణనాధుడిని దర్శించుకున్నారు. మహిళల దాండియా ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## పూజలందుకుంటున్న క్రికెట్ క్లబ్ గణపతి



పూజలు నిర్వహిస్తున్న సామ స్వప్న సుందర్‌రెడ్డి దంపతులు

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చంపాపేటలోని క్రికెట్ క్లబ్ గణనాధుడికి యాకుత్‌పుర నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌రెడ్డి మాట్లాడుతూ చంపాపేట క్రికెట్ క్లబ్ గణనాధుడికి స్థానికంగా ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ గణపతికి క్రైం డిసిపి పూజలు



గణనాథుడికి పూజలు చేస్తున్న క్రైం డిసిపి మురళీధర్

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ బస్టాండ్ వద్ద వివేకానందయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఎల్‌బినగర్ క్రైండిసిపి మురళీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణేషునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏనుగు రాంరెడ్డి, పాలుబాయి లక్ష్మణ్, పెత్తుల్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో కార్పొరేటర్ గీత పూజలు

ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని వినాయక మండపాలవద్ద చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పూజలు నిర్వహించారు. కల్యాణపురి, రాఘవేంద్రనగర్, సీతారామకాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, సాయిరాంనగర్, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించారు. ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వంనుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కార్యదర్శి కె.జగన్, బింగి శ్రీనివాస్, జగన్‌గౌడ్, కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఒయు బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి : బండారి



సమావేశంలో ప్రసంగిస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : హబ్సిగూడ ఒయు బస్తీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడ ఒయు బస్తీలో స్థానికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒయు పరిధిలోని 3 నుంచి 5 వరకు ఉన్న క్యాంపులలో ఉండే పేదలకు మంచినీరు, విద్యుత్, రోడ్డు తదితర సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఒయు బస్తీలలో పర్యటించి స్థానికులతో పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ ఒయు క్యాంపు అధ్యక్షులు శంకర్, కనకరాజు, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కార్యదర్శి సోమిరెడ్డి, లక్ష్మినారాయణ, వి.యాదగిరి, మనోహర్, పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికాలనీలో నిమజ్జనోత్సవ వేడుకలు



వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మేకల అనలారెడ్డి, కాలనీ నేతలు

ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కాలనీ అధ్యక్షుడు మేకల హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు కాలనీ నేతలు పాల్గొని ఆడిపాడి నృత్యాలు చేస్తూ వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. గత 6 రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడి లడ్డుని వేలం నిర్వహించి అనంతరం కాలనీ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఏటా కాలనీలో వివిధ సాంస్కృతిక వేడుకలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు శామీర్‌పేట ధర్మారెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, బాబులాల్, అంజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మినర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో పూలజందుకుంటున్న గణనాధుడు

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ దుర్గానగర్‌లోని గణనాధుడి మండపంవద్ద ఆదివారం గణపతి హోమం, అన్నదానం నిర్వహించారు. చంపాపేటడివిజన్ కార్పొరేటర్ వంగ మదుసూధన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుదుముల యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ జగన్నాథ రెడ్డి, గౌరవాధ్యక్షుడు బి.వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆనంద్ దీక్షిత్, పి.రామ కృష్ణాచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.సతీష్‌కుమార్, ఎస్.సందీప్‌కుమార్, బి.రవి ప్రశాంత్, పి.రమేష్, పి.వెంకట్‌రెడ్డి, బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్తాలతో పాటు యూత్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాదన్నపేటలో సమరసింహారెడ్డి అన్నదానం

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: మాదన్నపేటలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ దయానంద వ్యాయామశాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుడి మండపం వద్ద పొల్ట్రీ సంఘం రాష్ట్ర నాయకులు బద్దం సమరసింహారెడ్డి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం మన మనస్సుకు సంతృప్తిని కలిగిస్తుందన్నారు. గణనాధుడి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో అందరు తమ వంతు తోడ్పాటునందించాలని అన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి: కందికంటి

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: లింగోజిగూడ ఓల్డ్ విలేజ్‌లో సర్వే నెం.86లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కందికటి శ్రీధర్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. సర్వే నెం.86లో గల 1.20 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు జిఓ69 ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని దీనిని వెంటనే అడ్డుకోవాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు.

## రైతుల సంక్షేమానికి భాగ్యనగర్ సొసైటీ కృషి : చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: రైతుల సంక్షేమానికి భాగ్యనగర్ సొసైటీ కృషి చేస్తున్నదని చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్‌లోని సొసైటీ కార్యాలయంలో ఆదివారం సంఘ సర్వ సభ్య సమావేశం జరిగింది. సొసైటీ మేనేజర్ పిండి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సొసైటీ నివేదిక సమర్పించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ అందరి సహకారంతో సొసైటీని లాభాల బాటలోకి తీసుకుపోయామనీ ముమ్ముందు బ్యాంకు మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. సొసైటీ పరిధిలోని 150 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఇవ్వడం జరిగిందనీ మరో మందికి రుణమాఫీ వచ్చే విధంగా చూస్తామని ఆయన హామీనిచ్చారు. పాలకవర్గ డైరెక్టర్లు, అధికారులు, రైతులు, సభ్యులు, సిబ్బంది సహకారంతో సొసైటీని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ అలీస్ రెబెకా, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తిరుపతి గిరిరాజ్, సప్పిడి కొండల్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ జి.సువర్ణ, సిబ్బంది ఆంజనేయులుచారి, కరుణాకరన్, స్వాతి, రజనీకాంత్, బాలరాజ్, రైతులు మర్రి నర్సింహారెడ్డి, లింగారెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కళ్లెం చంద్రారెడ్డి, కృష్ణయాదవ్, మెకం దర్శన్, చిత్రం దర్శన్, నర్సింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్‌డ్రెయిన్ నిర్మాణ పూర్తయితే వరద ముంపు నుంచి విముక్తి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ పద్మానగర్ కాలనీలో చేపడుతున్న బాక్స్ డ్రెయిన్ పనుల్లో వేగం పెంచాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆదివారం పద్మానగర్, న్యూపద్మానగర్, ఎంఆర్‌ఆర్ కాలనీ, ఉదయ్ నగర్, సూర్యోదయ కాలనీలలో ఆయన పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్‌డ్రెయిన్ పనులు పూర్తయితే వరదముంపు సమస్యనుంచి విముక్తి లభిస్తుందన్నారు. బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీవాసులు కోరినట్లుగా సబ్‌రోడ్స్ నిర్మాణం చేపడుతామని, నూతనంగా కరెంటు స్థంబాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. బాక్స్‌డ్రెయిన్ పనుల వల్ల త్రాగునీటి పైపులైన్లు ధ్వంసమైతే వాటి స్థానంలో కొత్త లైన్స్ వేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, చీర శ్రీనివాస్, ముదుపు రాజిరెడ్డి, చీర తిరుమలేష్, అంజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, జగదీష్, ఉమామహేశ్వర్, రమాదేవి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు



సాయికుటీర్‌లో పార్కు, వాకింగ్‌ట్రాక్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి

హయత్‌నగర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: వార్డుపరిధిలోని అన్ని కాలనీల్లో కనీస మౌళిక సదుపాయాలను కల్పించడంతో పాటు పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పెద్దఅంబర్‌పేట 9వవార్డు కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వార్డు పరిధిలోని శ్రీసాయికుటీర్‌లో 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ విస్తరణ పనులకు శంకుస్థాపన, 5 లక్షల వ్యయంతో పార్కులో చేపట్టిన వాకింగ్‌ట్రాక్, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్కు, పిల్లల ఆటవస్తువులను ఆయన ప్రారంభించారు. దీంతో పాటు హరివిల్లు అపార్ట్‌మెంట్ వద్ద 3 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డుపనులకు, 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సూర్య వంశీ గార్డెన్ సిటీలో ఆర్చిపునర్నిర్మాణ పనులకు, 11లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలోని అన్ని కాలనీల్లో ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరించి వార్డును మున్సిపాలిటీలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షమయ్య, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుల వద్ద అన్నదానం



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ బ్యాంక్ కాలనీ, బ్రహ్మపురి కాలనీ, గోకుల్‌నగర్, దుర్గానగర్ తధితర ప్రాంత్రాల్లో ఏర్పాటు చేసిన గణనాదుడికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాక్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించేది విఘ్నేశ్వరుడే : మర్రి



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ ప్రభాతవార్త : విఘ్నాలను తొలగించేది విఘ్నేశ్వరుడేనని మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ ఏకే మురుగేష్, నాయకులు కొమురయ్య, రామచందర్, మోడీ, రమేష్, కేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**గౌతమ్‌నగర్ డివిజన్‌లో...** గౌతమ్‌నగర్‌డివిజన్ వాణినగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన వినాయకునివద్ద కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల రామూయాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : జడ్జి సల్మా ఫాతిమా



విద్యార్థి మల్లేష్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న లాయర్ రామ్మోహన్

వనస్థలిపురం, సెప్టెంబర్ ప్రభాతవార్త : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హయత్‌నగర్ అదనపు మెట్రోపాలిటన్ జడ్జి సల్మా ఫాతిమా పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ హయత్‌నగర్ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని ఆదిమవాసి కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు సమాజంపట్ల అవగాహన కలిగి ఉండాలనాఌ. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. చిన్ననాటినుండే విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని, చట్టాలపట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో క్రికెట్‌లో చక్కటి ప్రతిభను కనవచ్చిన ఆదిమవాసి విద్యార్థి మల్లేష్‌కు న్యాయవాది ఏముల రామ్మోహన రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సిఐ వెంకటేశ్వర్లు, న్యాయవాది వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించి ఎమ్మెల్యే మంచిరెడ్డి ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే మంచిరెడ్డిని జ్ఞాపికతో సన్మానిస్తున్న కాలనీవాసులు

తుర్కయంజాల్, సెప్టెంబర్ ప్రభాతవార్త : తుర్కయంజాల్మున్సిపాలిటీ శోభానగర్ కాలనిలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి పం వద్దకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో నాయకులు బొక్క రవీందర్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, కొంతం యాదిరెడ్డి, చెవుల దశరథం, కృష్ణ, అంజయ్య, కాకుమాను చెన్నయ్య, పోలిశెట్టి ప్రేమ్, సుదర్శన్ రెడ్డి, కుమార్, వలిగే బాబు తదితరులు పాల్గొన్నారు.

**రామానుజనగర్ కాలనీలో...** మునగనూర్ 15వ వార్డ్ శ్రీరామానుజనగర్ కాలనీలో ప్రతిష్టించిన గణనాధుడి వద్ద వేముల బ్రదర్స్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డితో కలిసి గణనాధుని దర్శించుకోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల అమరేందర్‌రెడ్డి, సంగీత మోహన్ గుప్తా, నక్క రమేష్‌గౌడ్, రాధిక శ్రీనివాస్‌గౌడ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## మాదన్నపేటలో భారత భాగ్య సమృద్ధి యజ్ఞం నగర సంకీర్తన

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: సీతారాంబాగ్ శ్రీరామ దేవస్థానంలో అక్టోబరు 15నుంచి 27వ తేది వరకు 45 రోజుల పాటు జరిగే భారత భాగ్య సమృద్ధి యజ్ఞానికి ప్రతిఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ యాగనిర్వాహకులు, లతామా ఫౌండేషన్ మేనేజింగ్‌ట్రస్టీ కొంపెల్ల మాధవిలత ఆధ్వర్యంలో భరత్‌నగర్, మాదన్నపేట, ఉప్పర బస్తీ, సాయిలాల్ తోటలో పాదయాత్రచేస్తూ నగర సంకీర్తనను నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ భారతదేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రపంచ శాంతి, సామరస్యం కాపాడబడాలని, భాగ్యనగరం పురోభివృద్ధిని కోరుకుంటూ సాధారణ ప్రజలందరి శ్రేయస్సును కోరుకుంటూ ఈ మహాయజ్ఞాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబ శ్రేయస్సును కోరుకుంటూ వైదిక ధర్మంలోని 36 రకాల వైదిక విధులు, 12 రకాల కళ్యాణాలతోపాటు హోమాలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్‌యాదవ్, వెంకటరెడ్డి, ఉదయ్, దశరథలక్ష్మి, వినయ్, యమన్‌సింగ్, శ్రద్ధానంద్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ ఉత్సవాలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి : చెకొలేకార్ శ్రీనివాస్



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న చెకొలేకార్ తదితరులు

మలక్‌పేట, సెప్టెంబర్ ప్రభాతవార్త : ఉత్సవాలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాలను సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షకీల్, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య కళాకారులకు నాట్యజ్యోతి బిరుదు ప్రధానం

సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నృత్య కళాప్రదర్శన నిర్వహించి నాట్యజ్యోతి బిరుదు ప్రధానం చేశారు. శ్రావ్య మృదుల, సంతోషిణి, సుధా శ్రీధర్, తేజస్విని, డాక్టర్ మనస్వితలకు నాట్యజ్యోతి బిరుదులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ కూచిపూడి నృత్య సాంప్రదాయం అతి ప్రాచీనమైనదని, అందులో రిథం, లయ, వస్త్రధారణ అందరిని ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి శ్రీరామచంద్రమూర్తి, భానుప్రసాద్, సత్యప్రసాద్, శేషగిరిరావు, వేదుల కనకదుర్గ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు అందెల పూజలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాథులకు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులతో కలిసి వినాయక మండపాలను సందర్శించిన ఆయనను పూజలు అనంతరం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల బిజెపి అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముఖద్వారం కాలనీకే అందాన్ని తెస్తుంది



కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శివలింగంగౌడ్ తదితరులు

తుర్కయంజాల్, సెప్టెంబర్ ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు 17వ వార్డు కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్ కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారం కాలనీకే అందాన్ని తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు బుచ్చయ్య, రమేష్, రాజు గుప్తా, సుమన్ గౌడ్, మైపాల్‌రెడ్డి, శ్రీరామ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.